సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం
TELANAGANA సంపుటి 7 సంచిక 178

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శుక్రవారం । 9 మే । 2025 । పేజీలు : 12
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




## ఆసేతు హిమాచలం అందరినోటా

# భారత విజయ సిందూరం

పాకిస్థాన్ లో భయం రాజ్యమేలుతోంది. దేశంలో అణువణువూ భారత దాడుల భయంతో వణుకుతోంది.దేశరాజధాని ఇస్లామాబాద్, ప్రధాన నగరాలు లాహోర్, కరాచీ, సైల కోట్ ,రావల్పిండిలలో భారత ఆర్మీ దూకుడుకు పాక్ పాలకులు,సైనికులే కాదు దేశ ప్రజలూ భయాందోళనలకు గురవుతున్నారు.ఏ క్షణంలో ఏ వైపు నుంచి ఏ క్షిపణి వచ్చి దాడి చేస్తుందోనని అంతా కంగారు పడుతున్నారు. పాక్ లో ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసిన ఆపరేషన్ సిందూర్ తో ఉలిక్కి పడ్డ పాకిస్థాన్



## సహనాన్ని చేతకాని తనంగా భావించిన పాక్ కు ఘోర పరాభవం



డ్రోన్లతో భారత్ లో 15 చోట్ల దాడులు చేద్దామనుకుంది. అయితే మహాశక్తివంతమైన భారత ఆర్మీ పాక్ కుయుక్తులను..క్షిపణులను కూడా నిర్వీర్యం చేసి తిప్పికొట్టింది. ఈ క్రమంలోనే లాహోర్ లో పాక్ సైనిక వాయు దళ వ్యవస్థలను ధ్వంసం చేసి పాక్ కు చుక్కలు చూపించారు. పాక్ ఇంకా దారికి రాకపోతే ప్రపంచ పటంపై పాకిస్థాన్ ఆనవాలు కూడా లేకుండా నాశనం చేయగల సత్తా భారత్ కు ఉంది. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? పహల్గాం దాడుల నేపథ్యంలో ఉగ్రవాదులు పోయి మోదీతో చెప్పుకోమన్నారు. అప్పుడే భారత మహిళల నుదుటి సిందూరాన్ని చెరిపేసిన ముష్కర మూకలను తుదముట్టించాలని మోదీ నిశ్చయించుకున్నారు. ఉగ్రమూకలకు ఓ వార్నింగ్ ఇచ్చారు.



# మట్టిలో కలిపేస్తామన్నారు సొదిలోకి మిగలకుండా చేశారు

పాకిస్థాన్ జీవితంలో మర్చిపోలేని షాకిచ్చింది భారత్. పహల్గాం మారణహోమం నేపథ్యంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులతో పాటు వారిని ఉసిగొలిపిన వారిని కూడా వదిలిపెట్టమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరినీ మట్టిలో కలిపేస్తామన్నారు. ఇపుడు ఆపరేషన్ సిందూర్ తో అది చేసి



చూపించారు.

పాకిస్థాన్ ఉగ్రమూకలను ఎగదోసి దొంగ దెబ్బ తీస్తే.. భారత్ ధైర్యంగా నేరుగా పంజా విసిరి ఉగ్రమూకల పీచమణిచింది. భారత్ చెప్పిందంటే చేసి తీరుతుందని మరోసారి చాటి చెప్పింది.

ఆపరేషన్ సిందూర్ దెబ్బకి పాకిస్థాన్ కకావికలమైపోయింది. అక్కడి పాలకులకు మాట పడిపోయింది. మైండ్ బ్లాంక్ అయిపోయింది. పహల్గాంలో నిరాయుధులైన సామాన్య ప్రజలపై పాక్ ఉగ్రవాదులు కృరమైన దాడి చేసి 26 మందిని హతమార్చారు. ఇది పిరికి పంద చర్య. ఆయుధాలు లేని వారిపై చేసిన ఉగ్ర హింస.పహల్గాం దాడి జరిగిన వెంటనే భారత ప్రధాని పాకిస్థాన్ కు దాని ఉగ్ర భూతాలకూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని విధంగా వారు ఎక్కడున్నా వెతికి పట్టుకుని మరీ మట్టిలో కలిపేస్తామన్నారు. ఇది ఆషా మాషీ వార్నింగ్ కాదు. పదే పదే భారత్ లో ఉగ్ర హింస రాజేస్తోన్న పాకిస్థాన్ కు బుద్ధి చెప్పి తీరాలన్న కసితోనే మోదీ ఈ హెచ్చరిక జారీ చేశారు. హెచ్చరించి ఊరుకోలేదు. చెప్పింది చేసి తీరడానికి ఆర్మీ అధికారులతో కలిసి వ్యూహ రచన చేశారు.

భారత మహిళలకు సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులు..వారిని భారత్ కు పంపిన పాకిస్థాన్ పెద్దలకు జీవితాంతం గుర్తుండిపోయే దెబ్బ కొట్టాలన్న ఉద్దేశంతోనే భారత్ ఆపరేషన్ సిందూర్ కు ప్లాన్ చేసింది. పాకిస్థాన్ లోనూ పాక్ ఆక్రమిత కశ్మీరు లోనూ ప్రభుత్వం పెంచి పోషిస్తోన్న 9 ఉగ్ర స్థావరాలపై భారత్ పిడుగుల వానే కురిపించింది. వైమానిక దాడులతో ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది.ఈ దాడుల్లో నరేంద్ర మోదీ హెచ్చరించినట్లుగానే ఉగ్ర వాదులను మట్టిలో కలిపేశారు భారత



యోధులు.భారత్ ఒక సారి హెచ్చరించిందంటే ..

## పోయి మోదీతో చెప్పుకోమన్న ఉగ్రమూకల పీచమణిచారు



ఆ లక్ష్యాన్ని నెరవేర్చి చూపిస్తుందంతే. గతంలోనూ పాక్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా మెరుపు దాడి చేసి ఉగ్రశిబిరాలన ధ్వంసం చేసింది భారత ఆర్మీ.ఈ సారి దాన్ని మించిన దాడి. ఆకాశం నుంచి భారత ఆర్మీ ప్రదర్శించిన దూకుడు పాక్ ఉగ్ర మూకలకు చుక్కలు చూపించింది. ఇక పాక్ పాలకులయితే మోదీ చెప్పినట్లుగానే కలలో కూడా ఊహించని షాక్ తో కుదేలైపోయారు. పాకిస్థాన్ ఎప్పుడూ అమాయక పౌరులపైనే దాడులు చేయించింది ఇంత వరకు. భారత్ మాత్రం పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరులలోని ఉగ్ర స్థావరాలను మాత్రమే టార్గెట్ చేసింది తప్ప సామాన్య పౌరులపై కానీ..పాక్ సైనికులపై కానీ దాడులు చేయలేదు. దటీజ్ భారత్.పాకిస్థానే కాదు పాకిస్థాన్ ను పరోక్షంగా ఇష్టపడే కొన్ని ఆసియా దేశాలు కూడా భారత్ పంజా దెబ్బ చూసి ఉలిక్కిపడ్డాయి. ప్రతీకార దాడులకు పెట్టింది పేరయిన ఇజ్రాయెల్ అయితే ఆపరేషన్ సిందూర్ ను సమర్థించింది. దాడులు చేసేసి పారిపోయి దాక్కోవచ్చనుకుంటే అది కుదిరేపని కాదని భారత ఆపరేషన్ మరోసారి నిరూపించిందని భారత్ లో ఇజ్రాయెల్ ఏం చేయాలో అర్థం కావడం లేదు వాళ్లకి. ఈ దాడులకు ప్రతిగా పాకిస్థాన్ స్పందిస్తే సిందూర్ టూ ఆపరేషన్ కూడా ఉంటుందని భారత్ హెచ్చరించింది. దీంతో పాకిస్థాన్ వెన్నులో వణుకు పుట్టింది. భారతావనిలో మాత్రం ఆసేతు హిమాచలం భారత యోధులకు అభినందనలు చెబుతున్నారు. జై జవాన్ అంటూ నినదిస్తున్నారు. భారత మాతాకీ జై అంటూ మురిసిపోతున్నారు.

## భారత్ తో ఎందుకు పెట్టుకున్నామా అని పాక్ భయపడాల్సిందే



యుగ యుగాలుగా శాంతియుత బాట లో నడుస్తోన్న ఏకైక దేశం మన భారత దేశమే. ఇంత వరకు ఏ దేశంపైనా భారత్ అకారణంగా దాడి చేసిన దాఖలాలే లేవు. ఎవరి భూభాగాన్నీ ఆక్రమించనూ లేదు. పాకిస్తాన్ మాత్రం ఉగ్ర వాదాన్ని భుజాలకెత్తుకుని భారత్ లో విధ్వంసాలకు తెగబడింది. వాళ్లే బుద్ధి తెచ్చుకుంటారులే అని భారత్ సహనంతో ఉంటే అది చేతకాని తనం అనుకుంది. అందుకే పహల్గాం దాడికి పాల్పడింది. ఇంత జరిగాక పాకిస్తాన్ ను ఎందుకు క్షమించాలి? అందుకే మన సైనిక యోధులు సత్తా చాటారు. పాక్ వెన్ను విరిచారు. ఈ షాక్ నుంచి పాక్ కోలుకునే అవకాశాలు కూడా లేవు. అసలు భారత్ తో ఎందుకు పెట్టుకున్నాం రా దేవుడా అని పాకిస్థాన్ ప్రభుత్వం, ఆర్మీ కూడా చెంపలు పగిలేలా లెంపలు వేసుకుంటారిక. ఆపరేషన్ సిందూర్ సక్సెస్ చేసిన భారత జవాన్లకు సెల్యూట్.



-కె.పి.వివేకానంద గౌడ్, కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే




# పాకిస్థాన్ మైండ్ బ్లాంక్ అయ్యేలా
# భారత్ వ్యూహరచన చేసింది
## ఏం జరుగుతోందో తెలుసుకునే లోపే ఆపరేషన్ పూర్తి చేసి చూపింది

శత్రువుకు ఏ మాత్రం అనుమానం రాకుండా..ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా  పూర్తిచేసిన భారత్  వ్యూహాన్ని ఎంత పొగిడినా తక్కువే. మే 7న మాక్ డ్రిల్  నిర్వహించాలని ఆదేశించిన భారత్  దానికి ఒక రోజు ముందుగానే  మెరుపు దాడి చేసి పాకిస్థాన్ ను చావు దెబ్బ తీసింది. నిజంగానే ఇది సూపర్ స్ట్రాటజీ అంటున్నారు నిపుణులు. మాక్ డ్రిల్ తర్వాత ఒకటి రెండు రోజుల్లో దాడులు జరగవచ్చేమో అని పాకిస్థాన్ కూడా అనుకుంది. పాక్ ను అలా డైవర్ట్ చేయడంలోనూ భారత్ విజయవంతమైంది. అందుకే పాక్ ఇపుడు ఉక్రోషంలో కూరుకుపోయింది.పహల్గాం దాడి జరిగిన వెంటనే  పాకిస్థాన్ ఒక విధంగా ఎదురు దాడి మొదలు పెట్టింది. తామే దాడి చేసి భారత్ తమపై దాడులకు సిద్ధపడుతోందంటూ యావత్ ప్రపంచానికీ ఫిర్యాదుచేసి  రాజకీయం చేసే ప్రయత్నం చేసింది పాకిస్థాన్. 24 నుండి 36 గంటల్లోపు పాక్ పై దాడులు చేయబోతున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని ఓ పాక్ మంత్రి అన్నారు. మరో మంత్రి భారత్ ఏ క్షణంలో అయినా దాడి చేస్తుందని అన్నారు.అదే జరిగితే తాము అణుదాడి చేస్తామని హెచ్చరించారు.పాక్ పాలకులు ఇలా తలో వ్యాఖ్యా చేస్తోంటే భారత్ మాత్రం  కూల్ గా తన వ్యూహాల్లో తన ప్రణాళికల్తో తాను బిజీగా ఉండిపోయింది. చాలా సైలెంట్ గా పాక్ కు ఎలా బుద్ధి




చెప్పాలో వ్యూహాలు సిద్ధం చేసుకుంటూ ఉంది. వాటిని ఎలా అమలు చేయాలో  ఓ ప్లాన్ చేసుకుంది. దానికి అనుగుణంగా బలగాలను,ఆయుధాలను సంసిద్ధం చేసింది. అయితే పైకి మాత్రం సైలెంట్ గా ఉంది.


ఇది చూసిన వారు భారత్ ఇప్పట్లో పాకిస్థాన్ పై ఎలాంటి దాడి చేయకపోవచ్చుననే అనుకున్నారు. సరిగ్గా ఈ సమయంలోనే భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ  మే 7న సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించింది. మాక్ డ్రిల్ అనగానే అదే యుద్ధానికి సైరన్ అని చాలా మంది భావించారు. మాక్  డ్రిల్  నిర్వహించిన  రెండు మూడు రోజుల తర్వాత భారత్  బాలాకోట్ తరహాలో మెరుపు దాడి చేస్తుందేమో అని చాలా మంది భావించారు.పాక్  ఆర్మీ కూడా మాక్ డ్రిల్ తర్వాతనే  ఏదైనా జరగచ్చన్న లెక్కల్లో ఉంది. ఇక్కడే భారత ఆర్మీ తిరుగులేని వ్యూహంతో దూసుకు పోయింది. మాక్ డ్రిల్ కు





ఒక రోజు ముందుగానే  అర్ధరాత్రి దాటాక  పాకిస్థాన్ తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీరు లో ఉన్న  9 ఉగ్ర స్థావరాలపై  మెరుపు దాడులు చేపట్టింది.కేవలం 25 నిముషాల్లో  25 క్షిపణులను సంధించిన భారత ఆర్మీ 9 ఉగ్ర స్థావరాలను ఆనవాళ్లు కూడా మిగలకుండా నేలమట్టం చేసింది. ఈ క్రమంలోనే భారీ సంఖ్యలో ఉగ్రవాదులను మోదీ హెచ్చరించిన విధంగానే మట్టిలో కలిపేసింది. ఇలా జరుగుతుందని పాక్ పాలకులు కానీ..ఆర్మీ కానీ ఊహించలేదు. గతంలో బాలాకోట్ మెరుపు దాడి సమయంలోనూ  భారత పాలకులు కూల్ గా తమ పనులు తాము చేసుకుంటూ పోయారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రశాంతంగా కనిపిస్తూనే భారీ ఆపరేషన్ ను దగ్గరుండి పర్యవేక్షించారు. ఇపుడు కూడా మోదీ  ఆపరేషన్ గురించి ముందస్తుగా ఎలాంటి సంకేతాలు ఇవ్వకుండా..ప్రశాంతంగా కనిపిస్తూనే.. ఆపరేషన్ సిందూర్ ను సూపర్ వైజ్ చేశారు.

# ఎన్నిసార్లు దెబ్బలు తిన్నా పాకిస్థాన్ కు బుద్ధి రాదు




**భారత్ జోలికి మరోసారి వస్తే ప్రపంచంలో పాక్ అనేదే ఉండదు**

భారత్ తో ఏ విషయంలోనూ పోటీ పడలేమని పాకిస్థాన్ కు తెలుసు. అయినా మేకపోతు గాంభీర్యంతో భారత్ ను కవ్విస్తూ ఉంటుంది. 1971 లో భారత ఆర్మీ దెబ్బకు లొంగిపోయి శరణు కోరింది పాక్. కార్గిల్  చొరబాట్లతో  మరోసారి దుస్సాహసానికి తెగబడి భారత సేనల దూకుడు ముందు  కుప్పకూలింది. అవమాన భారంతో కుమిలిపోయింది. అయినా పటాన్ కోట్, పుల్వామా దాడులతో తన నిజ స్వరూపం చాటుకుంది. మెరుపు దాడులతో పాకిస్థాన్ ను చావు దెబ్బతీసింది మన ఆర్మీ. అయినా బుద్ధి రాలేదు. పహల్గాంలో పిరికి పందల్లా  సామాన్య పౌరులపై మారణహోమం చేసింది. ఈ సారి 9 ఉగ్ర స్థావరాలను ఆన వాళ్లు లేకుండా  చితక్కొట్టింది మన ఆర్మీ. అయినా పాక్ బుద్ధి తెచ్చుకుంటుందని అనిపిం చడం లేదు. కాకపోతే మరో సారి మన జోలికి వస్తే మాత్రం ప్రపంచ పటంపై పాకిస్థాన్ అనే దేశమే కనిపించదు. అది మాత్రం ఖాయం.



శంభీపూర్ రాజు, బి.ఆర్.ఎస్. మేడ్చల్ మల్కాజగిరి జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్



# భారత్ చేతికి చిక్కిన పాక్ జవాన్

గుర్తుండిపోయే దెబ్బ కొట్టాలన్న ఉద్దేశంతోనే భారత్ ఆపరేషన్ సిందూర్ కు ప్లాన్ చేసింది.



పాకిస్థాన్ జీవితంలో మర్చిపోలేని షాకిచ్చింది భారత్. పహల్గాం మారణహోమం నేపథ్యంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులతో పాటు వారిని ఉసిగొలిపిన వారిని కూడా వదిలిపెట్టమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరినీ మట్టిలో కలిపేస్తామన్నారు. ఇపుడు ఆపరేషన్ సిందూర్ తో అది చేసి చూపించారు. పాకిస్థాన్ ఉగ్రమూకలను ఎగదోసి దొంగ దెబ్బ తీస్తే.. భారత్ ధైర్యంగా నేరుగా పంజా విసిరి ఉగ్రమూకల పీచమణిచింది. భారత్ చెప్పిందంటే చేసి తీరుతుందని మరోసారి చాటి చెప్పింది. ఆపరేషన్



సిందూర్ దెబ్బకి పాకిస్థాన్ కకావికలమైపోయింది. అక్కడి పాలకులకు మాట పడిపోయింది. మైండ్ బ్లాంక్ అయిపోయింది.పహల్గాంలో నిరాయుధులైన సామాన్య ప్రజలపై పాక్ ఉగ్రవాదులు కృరమైన దాడి చేసి 26 మందిని హతమార్చారు. ఇది పిరికి పంద చర్య. ఆయుధాలు లేని వారిపై చేసిన ఉగ్ర హింస.పహల్గాం దాడి జరిగిన వెంటనే భారత ప్రధాని పాకిస్థాన్ కు దాని ఉగ్ర భూతాలకూ గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని విధంగా వారు ఎక్కడున్నా వెతికి పట్టుకుని మరీ మట్టిలో కలిపేస్తామన్నారు.ఇది ఆషా మాషీ వార్నింగ్ కాదు. పదే పదే భారత్ లో ఉగ్ర హింస రాజేస్తోన్న పాకిస్థాన్ కు బుద్ధి చెప్పి తీరాలన్న కసితోనే మోదీ ఈ హెచ్చరిక జారీ చేశారు. హెచ్చరించి ఊరుకో లేదు. చెప్పింది చేసి తీరడానికి ఆర్మీ అధికారులతో కలిసి వ్యూహ రచన చేశారు. భారత మహిళలకు సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులు..వారిని భారత్ కు పంపిన పాకిస్థాన్ పెద్దలకు జీవితాంతం






## కొండను ఢీకొంటే పొట్టేలు బతికి ఉంటుందా?



**భారత్ తో కయ్యానికి కాలు దువ్వితే పాకిస్థాన్ కు భవిష్యత్ ఉంటుందా?**

దేశ విభజన జరిగినప్పటి నుండీ పాకిస్థాన్ ది వంకర బుద్ధే. భారత్ అంతరిక్ష పరిశోధనల్లో దూసుకు పోతోంటే పాకిస్థాన్ సంక్షోభాల్లో కూరుకు పోతోంది. ప్రపంచంలో దిగ్గజ కంపెనీలన్నింటికీ భారత్ సిఇఓలను తయారు చేసి ఇస్తోంటే.. పాకిస్థాన్ మాత్రం ఉగ్రభూతాలను తయారు చేసే కర్మాగారం నడుపుతోంది. నేరుగా భారత్ ను యుద్ధంలో ఏమీ చేయలేమన్న అక్కసుతోనే ఉగ్రహింసతో చీకటి దెబ్బ కొట్టాలని పాకిస్థాన్ చూస్తోంది.



ప్రతీ సారీ పాకిస్థాన్ కుట్రలను భగ్నం చేస్తోన్నా ఇంకా గుణపాఠం నేర్చుకో లేదు. ప్రపంచ మంతా భారత్ వైపు చూస్తోంటే.. పాకిస్థాన్ పేరు చెబితే చాలు ప్రపంచ దేశాలన్నీ మొహాలు చాటేసే పరిస్థితి.ఈ ఫ్రస్టేషన్ లోనే పహల్గాం దాడి చేసి ఉంటారు. అయితే మన వీర సైనికులు ఆపరేషన్ సిందూర్ తో పాక్ గూబ పగిలేలా గుండె అదిరేలా చేయడం ప్రతీ భారతీయుడికీ గర్వకారణం

దాస్యం వినయ్ భాస్కర్, హనుమకొండ జిల్లా బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు

పాకిస్థాన్ లోనూ పాక్ ఆక్రమిత కశ్మీరు లోనూ ప్రభుత్వం పెంచి పోషిస్తోన్న 9 ఉగ్ర స్థావరాలపై భారత్ పిడుగుల వానే కురిపించింది. వైమానిక దాడులతో ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది.ఈ దాడుల్లో నరేంద్ర మోదీ హెచ్చరించినట్లుగానే ఉగ్ర వాదులను మట్టిలో కలిపేశారు భారత యోధులు.భారత్ ఒక సారి హెచ్చరించిందంటే .. ఆ లక్ష్యాన్ని నెరవేర్చి చూపిస్తుందంతే. గతంలోనూ పాక్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా మెరుపు దాడి చేసి ఉగ్రశిబిరాలన ధ్వంసం చేసింది భారత ఆర్మీ.ఈ సారి దాన్ని మించిన దాడి. ఆకాశం నుంచి భారత ఆర్మీ ప్రదర్శించిన దూకుడు పాక్ ఉగ్ర మూకలకు చుక్కలు చూపించింది. ఇక పాక్ పాలకులయితే మోదీ









చెప్పినట్లుగానే కలలో కూడా ఊహించని షాక్ తో కుదేలైపోయారు.పాకిస్థాన్ ఎప్పుడూ అమాయక పౌరులపైనే దాడులు చేయించింది ఇంత వరకు. భారత్ మాత్రం పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరులలోని ఉగ్ర స్థావరాలను మాత్రమే టార్గెట్ చేసింది తప్ప సామాన్య పౌరులపై కానీ..పాక్ సైనికులపై కానీ దాడులు చేయలేదు. అదీ భారత హుందాతనంపాకిస్థానే కాదు పాకిస్థాన్ ను పరోక్షంగా ఇష్టపడే కొన్ని ఆసియా దేశాలు కూడా భారత్ పంజా దెబ్బ చూసి ఉలిక్కిపడ్డాయి. ప్రతీకార దాడులకు పెట్టింది పేరయిన ఇజ్రాయెల్ అయితే ఆపరేషన్ సిందూర్ ను సమర్థించింది. దాడులు చేసేసి పారిపోయి దాక్కోవచ్చనుకుంటే అది కుదిరేపని కాదని భారత ఆపరేషన్ మరోసారి నిరూపించిందని భారత్ లో





ఇజ్రాయెల్.ఏం చేయాలో అర్థం కావడం





లేదు వాళ్లకి. ఈ దాడులకు ప్రతిగా పాకిస్థాన్ స్పందిస్తే సిందూర్ టూ ఆపరేషన్ కూడా ఉంటుందని భారత్ హెచ్చరించింది. దీంతో పాకిస్థాన్ వెన్నులో వణుకు పుట్టింది. భారతావనిలో మాత్రం ఆసేతు హిమాచలం భారత యోధులకు అభినందనలు చెబుతున్నారు. జై జవాన్ అంటూ నినదిస్తున్నారు. భారత మాతాకీ జై అంటూ మురిసిపోతున్నారు.






# దేశం మీసం మెలేసింది-పాక్ తోక ముడిచింది

## పాక్ పీచమణిచిన సైన్యానికి సెల్యూట్



వేదాల కాలం నుంచి భారత్ ఎవరి జోలికీ వెళ్లలేదు. ఎవరైనా తన జోలికి వస్తే చూస్తూ ఊరుకోలేదు. ఎంత సహనం ఉందో అంత పౌరుషం ఉన్న రక్తం మనది. ఎంత మానవత్వం ఉందో అంతకు మించిన ధీరత్వం మన సొంతం. పాకిస్థాన్ నిరాయుధులైన అమాయక ప్రజలను హతమార్చి అదే వీరత్వం అని జబ్బలు చరుచుకుంది. మన సైన్యం మాత్రం పాక్ ప్రజల జోలికి పోకుండా ఉగ్ర మూకల కోటలనే టార్గెట్ చేసుకుని ఆపరేషన్ సిందూర్ పూర్తి చేసి కాలర్ ఎగరేసింది. ప్రపంచ దేశాలన్నీ భారత్ ను అభినందిస్తున్నాయి. ఒక్క దేశం కూడా పాకి స్థాన్‌కు మద్దతు ఇవ్వ లేదు. పాక్ పై భారత దాడిని ఒక్కరంటే ఒక్కరు కూడా ఖండించ లేదం టేనే న్యాయం మనవైపు ఉందని అర్థమవుతోంది. నిజంగానే భారతీయుల పౌరుషం చాటి చెప్పిన మన వీర జవాన్లను ఎంత కొనియాడినా తక్కువే. వారికి నా సెల్యూట్.

కొలాన్ హనుమంత రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్.




కోలన్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు






పాక్ సైన్యం కాల్పుల్లో భారత జవాన్ మృతి
పూంచ్ సెక్టార్ దగ్గర పాక్ బలగాల కాల్పులు
ఈ కాల్పుల్లో
దినేష్‌కుమార్ అనే జవాన్ మృతి





## ఈ పాప పేరు సిందూర్



బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్.. తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. ఈ పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు.కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు.

## ఉగ్ర రాక్షసుల కోటలు బద్దలు కొట్టి సత్తాచాటారు



ఇందిరా గాంధీ హయాంలో బంగ్లా విముక్తి పోరాటంలో పాకిస్థాన్ ను మట్టి కరిపించాం పాకిస్థాన్ లో ఆపరేషన్ సిందూర్ నిజంగానే సూపర్. ప్రధాని వాజ్ పేయ్ హయాంలో కార్గిల్ లో పాక్ ను చావు దెబ్బతీశాం. పుల్వామా దాడికి ప్రతీకారంగా నరేంద్ర మోదీ హయాంలో సర్జికల్ స్ట్రైక్స్ తో పాక్ నోట మాట లేకుండా చేశాం. ఇపుడు మరోసారి మోదీ నాయకత్వంలోనే ఆపరేషన్ సిందూర్ తో పాక్ కొమ్ములు విరిచాం. ఇది భారత దేశం. మన జోలికి ఎవరొచ్చినా వారి పని పట్టి తీరతాం. అలెగ్జాండర్ నే తరిమికొట్టిన పురుషోత్తముడు పుట్టిన



నేల ఇది. బ్రిటిష్ దుం డగులను వాపస్ పంపి న సమర యోధులు పుట్టిన నేల ఇది. దుష్ట ఆలోచనలతో ఉగ్ర హింస ఎగదోసే పాకిస్థాన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని తమ దేశం గురించి ఆలోచించుకోవాలి. దేశ ప్రజల ఆకలి తీర్చలేని పాకిస్థాన్ ఉగ్రవాదుల తయారీకి మాత్రం కోట్లకు కోట్లు ఖర్చు చేస్తోంది. అందుకే భారత్ పాక్ భూభాగంలో ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది.

జై జవాన్. భారత మాతాకీ జై.
మల్లారెడ్డి రెడ్డి, బిజెపి నేత
సర్గరి జివేందర్ రెడ్డి.



అనిల్ కుమార్ కుంట....
SANDESH PLUS
93933 44405